క్లుప్తంగా

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

ఆత్మకూరు : రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలయ్యాయి. ఈ సంఘటన మండలంలోని గుడెప్పాడ్ శివారులో సోమవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని నీరుకుళ్లకు చెందిన సూరం నర్సింగరావు బైక్‌పై హనుమకొండకు వెళ్తున్నాడు. ఈ క్రమంలో గుడెప్పాడ్ శివారు జాతీయరహదారిపై ఓ వ్యక్తి కారును నిలుపుదల చేశాడు. దీంతో బైక్ వెనుక నుంచి కారును ఢీకొనడంతో నర్సింగరావుకు తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు చికిత్సనిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

ఎంపీ అభ్యర్థిగా అవకాశం కల్పించాలి



ధర్మసాగర్ : వరంగల్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థిగా పెరుమాండ్ల వెంకటేశ్వర్లుకు టికెట్ ఇచ్చి అవకాశం కల్పించాలని తెలంగాణ మాల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి తరాల శంకర్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో సోమవారం జిల్లా ఉపాధ్యక్షుడు దండ్రే అనిల్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. స్టేషన్ ఘన్‌పూర్ నియోజక వర్గ ఇన్‌చార్జ్‌గా వ్యవహరించి పార్టీ బలోపేతానికి కృషి చేశారని తెలిపారు. పార్టీ జాతీయ, రాష్ట్ర నాయకులు స్పందించి పెరుమాండ్ల వెంకటేశ్వర్లుకు అవకాశం కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో టీఎంపీఎస్ నాయకులు అంకేశ్వరపు రమేష్, శ్రీరాముల పైడి, రాజు, అజయ్, శ్రీనివాస్, రమేష్, పవన్, అనిల్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన ఆలయ కమిటీ సభ్యులు



ధర్మసాగర్ : మండలంలోని ముప్పారం గ్రామంలో గల శ్రీముఖ్యనాథస్వామి దేవాలయ కమిటీ సభ్యులు స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రిక అందించారు. ఈనెల 08వ తేదీన జరిగే మహాశివ రాత్రి ఉత్సవాల్లో పాల్గొనాలని కోరారు. ఈ సందర్భంగా ఉత్సవాలకు సబంధించిన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. అదే విధంగా స్థానిక సీఐ మహేందర్‌ను కలిసి ఆహ్వానించడంతో పాటు ఆలయం వద్ద బందోబస్తు కల్పించాలని కోరారు. కడియంను కలిసిన వారిలో ఆలయ కమిటీ చైర్మన్ శివసాని ప్రవీణ్‌రవీంద్ర, మాజీ ఎంపీటీసీ మేకల విజయ్‌కుమార్, మాజీ సర్పంచ్ గడ్డం లక్ష్మీరాజేందర్, బూర రమేష్, దారపు రాములు, గుంటిపల్లి సంపత్ కుమార్, మారబోయిన యాదగిరి, చెల్లోజు నాగభూషణం, మర్రిపల్లి రాజయ్య, అన్నం సునీల్‌కుమార్, రాజు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి


నడికూడ : గ్రామాభివృద్ధి కోసం అప్పులు చేసి పనులు చేశామని, పెండింగ్ బిల్లులు చెల్లించాలని మాజీసర్పంచ్ ఊర రవీందర్ రావు అన్నారు. మండల కేంద్రంలో సోమవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ప్రభుత్వం ఇచ్చిన ఆదేశానుసారం పలు అభివృద్ధి పనులు చేసేందుకు అప్పులు తీసుకొచ్చి పనులు చేసినట్లు తెలిపారు. తెచ్చిన అప్పుకు వడ్డీ పెరుగుతోందని, కానీ బిల్లులు మాత్రం ఇప్పటికీ విడుదల చేయలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని కోరారు.

ఇన్‌చార్జ్ ఎస్‌హెచ్‌ఓగా శుభంప్రకాశ్



దామెర: దామెర పోలీస్ స్టేషన్ ఇన్‌చార్జ్ ఎస్‌ఎచ్‌ఓగా ఐపీఎస్ నగ్రాలే శుభంప్రకాశ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. డిస్ట్రిక్ట్ ప్రాక్టికల్ ప్రోగ్రాంలో భాగంగా ఆయన ఎస్‌ఎచ్‌ఓగా నియమితులయ్యారు. 12 వారాల పాటు ఆయన ఎస్‌హెచ్‌ఓగా విధులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పరకాల రూరల్ సీఐ రంజిత్ రావు, ఎస్సై కొంక అశోక్ ఆయనకు పూల మొక్క అందించి అభినందించారు.

బాధ్యతలు స్వీకరించిన ఎస్సై



కమలాపూర్ : ఎస్సై ఈ.వీరభద్రరావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. పర్వతగిరి ఎస్సైగా పనిచేస్తున్న ఆయనను కమలాపూర్ ఎస్సైగా బదిలీ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఇటీవల ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఆయన బాధ్యతలు స్వీకరించారు. అంతకు ముందు ఆయన స్థానిక ఇన్‌స్పెక్టర్ బొలుమల్ల సంజీవ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.

'ధరణి' సమస్యలు పరిష్కరిస్తాం



దామెర : రైతులతో మాట్లాడుతున్న తహసీల్దార్ జ్యోతివరలక్ష్మీదేవి



శాయంపేట : డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

దామెర : ధరణి పోర్టల్‌లో పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలను పరిష్కరిస్తామని తహసీల్దార్ జ్యోతివరలక్ష్మీదేవి అన్నారు. మండలంలోని ల్యాదెళ్ల, పులుకుర్తి గ్రామాలను ఆమె సోమవారం సందర్శించి భూ సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ధరణి పోర్టల్‌లో వెసలుబాటు కల్పించినట్లు పేర్కొన్నారు. వాటి పష్కారం కోసం దరఖాస్తులను పరిశీలిస్తున్నామన్నారు. ఎంపీపీ కాగితాల శంకర్, డీటీ ఖురేషి, ఆర్‌ఐలు భాస్కర్ రెడ్డి, సంపత్ పాల్గొన్నారు.

ధరణి బాధితులకు న్యాయం చేయాలి

శాయంపేట : ధరణి పోర్టల్‌తో భూ బాధితులకు జరిగిన నష్టం మరోసారి ఉత్పన్నం కాకుండా శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం చర్యలు చేపట్టాలని తెలంగాణ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా హనుమకొండ జిల్లా కార్యదర్శి వంగరి సాంబయ్య కోరారు. ఈ మేరకు సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ ప్రభావతికి వినతిపత్రం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ధరణిలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు ఈనెల 1వ తేదీ నుంచి 9వ తేది వరకు దరఖాస్తుల ప్రక్రియను ప్రారంభించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ధరణిని రద్దు చేసి బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన భూకబ్జాలను గుర్తించి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. భూ బాధితులకు న్యాయం చేయాలని కోరారు. ధరణి స్పెషల్ డ్రైవ్ ఈనెల 9వ తేదితోనే ముగియకుండా నిరంతర ప్రక్రియగా కొనసాగించాలని కోరారు. నాయకులు జేమ్స్, ఆడేపు అశోక్ పాల్గొన్నారు.

శివరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు ముమ్మరం

ఆత్మకూరు : మహాశివరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు కొనసాగుతున్నట్లు పంచకూట మహాదేవ ఆలయం పున:నిర్మాణ కమిటీ అధ్యక్షుడు వంగాల బుచ్చిరెడ్డి తెలిపారు. మండల కేంద్రంలో సోమవారం కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. పంచకూట ఆలయంలో వెయ్యి ఏళ్లుగా పూజలు జరుగుతున్నాయన్నారు. సుమారు రూ.2కోట్ల భక్తుల విరాళాలతో అద్భుతంగా ఆలయాన్ని పున:నిర్మించుకుంటున్నామని తెలిపారు. ఈనెల8న శివరాత్రి సందర్భంగా ఉదయం నుంచి ఆలయంలో అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు జరుగుతాయని తెలిపారు. మండలంలోని భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని ఆయన కోరారు. సమావేశంలో కమిటీ



మాట్లాడుతున్న శివాలయం కమిటీ సభ్యులు

బృందం టింగిలికారి సత్యనారాయణ, బూర కిశోర్ గౌడ్, రేవూరి దేవేందర్‌రెడ్డి, సిరిపురం సంపత్, రేవూరి జయపాల్‌రెడ్డి, నాగబండి శివప్రసాద్, పోలు రాజేష్‌కుమార్, పాగాకుల ప్రభాకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక



సతీష్‌కుమార్
అధ్యక్షుడు



మునీందర్
ప్రధాన కార్యదర్శి

కమలాపూర్ : మండల ప్రెస్‌క్లబ్ (టీయూడబ్ల్యూజే) నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గాజుల సతీష్‌కుమార్, ప్రధానకార్యదర్శిగా కొనిశెట్టి మునీందర్, ఉపాధ్యక్షులుగా ఒసుకల డేవిడ్, కసుకుంట్ల శ్రీనివాస్, సహాయకార్యదర్శిగా కోడెం రమేష్, కోశాధికారిగా మోడెం రాజ్‌కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా పబ్బు సతీష్, బాలసాని దేవేందర్‌గౌడ్, ఇజ్జిగిరి సంపత్‌కుమార్, తాళ్ల శ్రీనివాస్‌గౌడ్, గట్టు ఏడుకొండల్‌గౌడ్, గట్టు రఘుగౌడ్, ఉడుత తిరుపతి, జక్కు భిక్షపతిగౌడ్, మాటం శ్రీనివాస్, దాసరి రవీందర్, కుసుంబ శివాజీ ఎన్నికయ్యారు.

ఘనంగా ఎమ్మెల్యే జన్మదినం

ఐనవోలు : మండల కేంద్రంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పుట్టినరోజు వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షుడు సమ్మెట మహేందర్ ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి సంబురాలు చేసుకున్నారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేసి నాగరాజుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

గట్టుమల్లన్నను దర్శించుకున్న ఏసీపీ

వేలేరు : మండలంలోని గట్టు మల్లికార్జునస్వామి ఆలయాన్ని కాజీపేట ఏసీపీ తిరుమల్ సోమవారం దర్శించుకున్నారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించకుని గట్టు మల్లన్న ఆలయ బ్రహ్మోత్సవాలకు చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు. భక్తుల సౌకర్యార్థం భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఆయన వెంట సీఐ మహేందర్, ఎస్సై డి.హరిత ఉన్నారు.

మూఢనమ్మకాలను విడనాడాలి



నడికూడ : మండల ప్రజలు మూఢనమ్మకాలను విడనాడాలని పోలీస్ జాగ్రుతి కళాబృందం సభ్యులు అన్నారు. కౌకొండ గ్రామంలో సోమవారం మూఢనమ్మకలు, బాల్య వివాహాలు, సీసీ కెమెరాలు, షీటీమ్స్, గుట్కా, గంజాయి, డ్రగ్స్, అత్యవసర సమయంలో డయల్ 100, ఆన్‌లైన్ మోసాలపై కళాప్రదర్శన నిర్వహించి అవగాహన కల్పించారు.

బీజేపీ మహిళామోర్చా నియామకం



ఆత్మకూరు : బీజేపీ మహిళామోర్చా మండల అధ్యక్షురాలుగా మండల కేంద్రానికి చెందిన వేములపల్లి శ్రీలతను నియమించినట్లు మండల అధ్యక్షుడు ఇర్సడ్ల సదానందం తెలిపారు. రాష్ట్ర ప్రధానకార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి ఆదేశాల మేరకు ఉత్తర్వులు జారీ చేసినట్లు పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన వారికి ఈ సందర్భంగా శ్రీలత కృతజ్ఞతలు తెలిపారు.

108 ప్రాజెక్ట్ మేనేజర్‌కు సన్మానం

హన్మకొండ అర్బన్: మేడారం మహాజాతరలో 108 అత్యవసర సేవల ద్వారా జాతరకు నెలరోజుల ముందు నుంచే భక్తులకు సేవలందించడానికి విశేష కృషి చేసిన 108 ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ శివకుమార్‌ను కలెక్టరేట్‌లోని 108 ఆఫీస్‌లో సిబ్బంది సన్మానించారు. జిల్లా మేనేజర్ ఎం.లక్ష్మణ్, బాలాజీనాయక్, టి.చైతన్య, కుమారస్వామి, సోమేశ్వర్, గణపతి పాల్గొన్నారు.

పేదల కోసం కమ్యూనిస్టుల పోరాటం



కరీమాబాద్: మాట్లాడుతున్న శ్రీనివాసరావు



న్యూశాయంపేట: మాట్లాడుతున్న బాలమల్లేశ్

కరీమాబాద్: పేదల కోసం పోరాడేది కమ్యూనిస్టులేనని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. గ్రేటర్ వరంగల్ పరిధిలోని జక్కలొద్దిలో గుడిసెలు వేసుకున్న కుటుంబాలకు చెందిన పలువురు వ్యక్తులు సీపీఐలో సోమవారం చేరారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ అధికారం కోసం పాకులాడే బూర్జువా పార్టీలకు ఎన్నికలప్పుడు మాత్రమే ప్రజల సమస్యలు గుర్తుకు వస్తాయని విమర్శించారు. వరంగల్‌లో కాళిదాస్, హనుమకొండలో భగవాన్‌దాస్ లాంటి నాయకులు పేదలను సమీకరించి గుడిసెలు వేయించారని గుర్తుచేశారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు బాలమల్లేష్, మేకల రవి, కర్రె భిక్షపతి, పంజాల రమేష్, షేక్ బాష్‌మియా, ప్రసాద్ పాల్గొన్నారు.

న్యూశాయంపేట: ఉపాధి హామీని నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలమల్లేశ్ పిలుపునిచ్చారు. హనుమకొండ బాలసముద్రంలోని సీపీఐ కార్యాలయంలో సోమవారం జరిగిన రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వామపక్ష పార్టీలు, వ్యవసాయ కార్మిక సంఘాలు దేశవ్యాప్తంగా ఉద్యమిస్తే నాటి యూపీఏ ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తీసుకువచ్చిందని గుర్తుచేశారు. ఆ పథకాన్ని ఎత్తివేయడానికి పదేళ్లుగా మోదీ ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని విమర్శించారు. కాంతయ్య, సృజన్‌కుమార్, జంగయ్య, ఏసు, లింగారెడ్డి, కర్రె భిక్షపతి పాల్గొన్నారు.

రైతుల సమస్యలు పరిష్కరించాలి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

హన్మకొండ అర్బన్: కేంద్ర ప్రభుత్వం రైతు నల్ల చట్టాలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించి సుమారు ఏడాది గడుస్తున్నా ఇప్పటి వరకు వారి డిమాండ్లను నెరవేర్చకపోవడం సిగ్గుచేటని ఎంసీపీఐ (యూ) హనుమకొండ జిల్లా కార్యదర్శి ఎస్‌రెడ్డి హంసారెడ్డి విమర్శించారు. ఈ మేరకు రైతుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కోరుతూ ట్రైనీ కలెక్టర్ శ్రద్ధాశుక్లకు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ సమస్యల పరిష్కారానికి రైతులు గతంలో మలిదశ పోరాటానికి పూనుకున్నారని తెలిపారు. మిలిటరీ బలగాలు మోహరించి రబ్బర్ బులెట్లు ప్రయోగించి ఢిల్లీ సరిహద్దులోనే కర్షకులను అడ్డుకున్నారని తెలిపారు. రైతు ఉద్యమంలో మరణించిన వారికి రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నీల రవీందర్, మాస్ సావిత్రి, గడ్డం నాగార్జున, చీపురు ఓదయ్య, జిల్లా కమిటీ సభ్యులు మొగిలి, శ్రీనివాసరావు, కార్యకర్తలు శేఖర్, పావని, సరిత పాల్గొన్నారు.

కళాశాలలో పలు విభాగాల పరిశీలన

కేయూ క్యాంపస్: హనుమకొండలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలోని పలు విభాగాలను ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్.జ్యోతి సోమవారం సందర్శించి పరిశీలించారు. పరీక్షల నిర్వహణ, పరీక్షల విభాగం, కార్యాలయ విభాగాల పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు క్యాలెండర్ ప్రకారం పరీక్షలు నిర్వహించాలని పలువురు విభాగాల అధిపతులకు సూచించారు. పరీక్షల ఫలితాలను 45 రోజుల్లోపు వెల్లడించాలని ఆదేశించారు. లైబ్రరీలో పుస్తకాలు, పత్రికలు, జర్నల్స్ విద్యార్థులకు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పుల్లా రమేష్, అధ్యాపకులు పాల్గొన్నారు.



పరీక్షల నిర్వహణ తీరును పరిశీలిస్తున్న జ్యోతి

మహిళా సాధికారితపై చైతన్య ర్యాలీ

ఖిలా వరంగల్: వరంగల్ శంభునిపేటలోని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ టి.శ్రీనివాసులు ఆధ్వర్యంలో మహిళా సాధికారిత విభాగం, ఉమెన్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ వరంగల్ నేతృత్వంలో మహిళా సాధికారితపై విద్యార్థులు సోమవారం చైతన్య ర్యాలీ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జిల్లా మిషన్ కోఆర్డినేటర్ ఏ.పావని, ఎన్.హరిత హాజరై మాట్లాడారు. ఉపాధి చూపించే మెరుగైన విద్యను నేర్చుకోవాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకుని ప్రగతి సాధించాలని సూచించారు. మహిళలు అన్నిరంగాల్లో రాణించినప్పుడు సాధికారిత సాధ్యమవుతుందని అన్నారు. కార్యక్రమంలో రుద్రరాణి, అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న అధ్యాపకులు, విద్యార్థినులు

దళిత క్రిస్టియన్లకే ఎంపీ టికెట్ కేటాయించాలి



మాట్లాడుతున్న ఫెలోషిప్ బాధ్యులు

నయీంనగర్: కాంగ్రెస్ పార్టీ వరంగల్ ఎంపీ టికెట్‌ను దళిత క్రిస్టియన్లకే కేటాయించాలని వరంగల్ ట్రెసిటీ క్రిస్టియన్ ఫెలోషిప్ డిమాండ్ చేసింది. హనుమకొండ ప్రెస్ క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఫెలోషిప్ అధ్యక్షుడు డాక్టర్ డి.ఐజాక్, బిషప్ జాన్ మార్కండేయ, చైర్మన్ ఎం.జోసెఫ్ ప్రభాకర్ మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో దళిత క్రిస్టియన్ల ఓట్లతో ఉమ్మడి వరంగల్ జిల్లాలో 10 స్థానాలను గెలిచిందని పేర్కొన్నారు. డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ, సునీత ఆనంద్‌కుమార్‌లలో ఒకరికి ఎంపీ టికెట్ ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఇమ్మానుయేల్, లాజరస్, పాస్టర్ వినయ్, పాస్టర్ సంతోష్, రంజిత్ జన్ను, దేవానందం తదితరులు పాల్గొన్నారు.

'ఎస్సారెస్పీ' సాగునీటిని విడుదల చేయాలి



నినాదాలు చేస్తున్న బీజేపీ నాయకులు, రైతులు

కమలాపూర్ : మండలంలోని శంభునిపల్లి, కానపర్తి, గూడూర్, అంబాల, నేరెళ్ల, లక్ష్మీపురం, మాధన్నపేట, శనిగరం, గోపాల్‌పూర్, బత్తివానపల్లి గ్రామాలకు ఎస్సారెస్పీ కెనాల్ (డీబీఎం 22ఏ, 22బి, 23) ద్వారా వెంటనే సాగునీరు విడుదల చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు అశోక్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఆ పార్టీ నాయకులు, రైతులతో కలిసి ఇరిగేషన్ ఎస్‌ఈ, ఈఈకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యాసంగి సీజన్‌లో నీటిని విడుదల చేయాల్సిన అధికారులు.. ఈ సీజన్‌లో కేవలం మొదటి దఫా విడుదల చేశారన్నారు. దీంతో రైతులు ఆశతో వరి, ఇతర పంటలు సాగు చేశారని, వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి పంటలను కాపాడుకుని చివరి దశ (పొట్ట దశ)కు చేరుకున్న తరుణంగా ఎస్సారెస్పీ కాల్వ నుంచి సాగునీరు రాకపోవడంతో ఆందోళన చెందుతున్నారని అన్నారు. రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే స్పందించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు బండి కోటేశ్వర్, మండల అధ్యక్షుడు పెండ్యాల ప్రభాకర్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి పెండ్యాల తిరుపతిరెడ్డి, మాజీ సర్పంచ్ సామ్రాజ్యం, సింగిల్ విండో డైరెక్టర్ భవాని రాజేశ్వరరావు, రైతులు పెండ్యాల సమ్మిరెడ్డి, సారంగపాణి, ఎండ్రాల మల్లయ్య, కట్కూరి తిరుపతిరెడ్డి, గొంది ఆదిరెడ్డి, మికిడే మల్లయ్య, గువ్వాడి సత్యారావు, బాబురావు, వర్ల శ్రీనివాస్‌రెడ్డి, గడ్డే రాజు, మొడెం తిరుపతి, నాయకులు పాల్గొన్నారు.

గుడుంబా విక్రయం, తయారీ మానుకోవాలి

- ఇద్దరిపై కేసు నమోదు, రిమాండ్‌కు తరలింపు



అరెస్టు చూపుతున్న సీఐ సంతోష్

ఆత్మకూరు : మండలంలోని గుడుంబా తయారీ, విక్రయదారులు వెంటనే మానేయ్యాలని సీఐ సంతోష్ అన్నారు. పెద్దాపూర్ గ్రామంలో గుడుంబా విక్రయిస్తున్న ఇద్దరిని అరెస్టు చేసినట్లు తెలిపారు. పెద్దాపూర్‌కు చెందిన వేల్పుల గణేష్, భూక్య రామును అరెస్టు చేసి కోర్టులో హాజరు పర్చగా కోర్టు వారికి 18రోజుల రిమాండ్ విధించినట్లు తెలిపారు. అదే విధంగా సోమవారం పోలీస్‌స్టేషన్‌లో గుడుంబా విక్రయదారులకు కౌన్సెలింగ్ ఇచ్చినట్లు పేర్కొన్నారు. అనంతరం మాట్లాడుతూ.. ప్రాణాలను హరించే గుడుంబాను తయారీ చేసినా, విక్రయించినా చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గుడుంబాకు బానిసలై బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకుంటున్నారని, వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని అన్నారు. గుడుంబా తయారీ, విక్రయం మానేసి ఇతర ఉపాధి చూసుకోవాలని సూచించారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

పేదలకు వైద్యం అందించడమే లక్ష్యం



వృద్ధులకు మందులు పంపిణీ చేస్తున్న నాయకులు

ఎల్కతుర్తి : మండలంలోని నిరుపేదలకు ఉచితవైద్యం అందించడమే రెడ్‌క్రాస్ సొసైటీ లక్ష్యమని చైర్మన్ పెద్ది వెంకటనారాయణ అన్నారు. భీమదేవరపల్లి మండలం కొత్తపల్లిలో సోమవారం ఉచితవైద్య శిబిరం ఏర్పాటు చేశారు. బీపీ, షుగర్, కర్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. గ్రామాల్లో నిర్వహించే వైద్య శిబిరాలను వృద్ధులు వినియోగించుకోవాలని ఆయన తెలిపారు. 214మంది వృద్ధులకు వైద్యపరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు కిషన్‌రావు, ఎండీ తహర్‌మసూద్, యాకూబ్‌రెడ్డి, వెంకన్న, శివకుమార్, గంగాధర్, అరుణ్‌కుమార్, నాయకులు అధారి చంద్రమౌళి, మహేష్, రాజిరెడ్డి, గుడికందుల రాజయ్య పాల్గొన్నారు.

వన్యప్రాణులను సంరక్షించుకోవాలి



మాట్లాడుతున్న శ్రవణ్‌కుమార్

శాయంపేట: వన్యప్రాణులను సంరక్షించుకోవాలని పర్యావరణ పరిరక్షణ ఐక్యవేదిక అధ్యక్షుడు శ్రవణ్‌కుమార్ అన్నారు. సోమవారం ప్రపంచ వన్యప్రాణుల సంరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని మాందారిపేట కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో, పత్తిపాక గ్రామపంచాయతీలో వన్యప్రాణుల సంరక్షణ చర్యలపై సోమవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వన్యప్రాణుల సంరక్షణ చట్టం 1972, రాజ్యాంగ అధికరణ 51ఏజీ నిర్దేశం ద్వారా ప్రతి పౌరుడు ప్రకృతి వనరులైన వనాలు, వన్యప్రాణులు, నీటి నిల్వలను సంరక్షించాలని అన్నారు. ప్రధాన కార్యదర్శి రవిబాబు, నాగేశ్వరరావు, శ్యాంసుందర్, ఓరుగల్లు వైల్డ్‌లైఫ్ సొసైటీ సెక్రటరీ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడొద్దు : సీఐ



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న సీఐ, వయోవృద్ధులు

పరకాల : మండలంలోని ప్రజలు సైబర్ నేరాగాళ్ల ఉచ్చులో పడకుండా జాగ్రత్తగా ఉండాలని సీఐ రవిరాజు సూచించారు. ఇటీవల కాలంలో సైబర్ నేరగాళ్లు వయోవృద్ధులను టార్గెట్ చేస్తున్నారని, అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అమరవీరుల స్మారక భవనంలో సైబర్‌క్రైమ్ మోసాలపై వయోవృద్ధులకు సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన హాజరై మాట్లాడారు. నేటి సమాజంలో వృద్ధులు, మహిళలు, పిల్లలు స్మార్ట్‌ఫోన్లు వాడుతున్నారని, మనిషికి సబంధించిన ఆధార్, బ్యాంక్‌అకౌంట్ నంబర్‌తో పాటు ఇతరత్రా అనవసరపు లింక్‌లు ఓపెన్ చేయడం వలన సైబర్ నేరగాళ్ల చేతిలో లక్షలాది రుపాయలు పోగొట్టుకుంటున్నారని అన్నారు. ఇంటర్‌నెట్, యాప్‌ను జాగ్రత్తగా వాడాలన్నారు. అలాగే వృద్ధుల పోషణ చట్టాన్ని పటిష్ఠంగా అమలు చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా వయోవృద్ధుల సంక్షేమ చట్టం పుస్తకాన్ని ఆవిష్కరించారు. సీడీపీఓ భాగ్యలక్ష్మీ, వరంగల్ వినియోగదారుల ఫోరం నాయకుడు కె.దామోదర్, వయోవృద్ధుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షుడు బూచి ప్రభాకర్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి కోడెపాక సమ్మయ్య, కోశాధికారి సుధాకర్, ప్రచారకార్యదర్శి రామన్న, సదానందం, కైలాసం, సారంగపాణి, మహేందర్‌రెడ్డి, మొగిళి, సంపత్, జంగారెడ్డి, రాందాసు, అలీ మున్సిసా తదితరులు పాల్గొన్నారు.

'తపాలా' సేవలను కేంద్రం గుర్తించాలి



సభలో మాట్లాడుతున్న వినయ్‌భాస్కర్

కాజీపేట రూరల్: గ్రామీణ తపాలా ఉద్యోగుల సేవలను కేంద్ర ప్రభుత్వం గుర్తించకపోవడం బాధాకరమని బీఆర్‌ఎస్ మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. ఆలిండియా గ్రామీణ తపాలా ఉద్యోగుల సంఘం (ఏఐజీడీఎస్‌యూ - ఆల్ ఇండియా గ్రామీణ్ డాక్ సేవక్స్ యూనియన్) 12వ ద్వైవార్షిక జాతీయ మహాసభలు కాజీపేట ఫాతిమా నగర్ బాలవికాస సెంటర్‌లో సోమవారం ముగిశాయి. ఈ సదస్సులో వినయ్‌భాస్కర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ గ్రామీణ తపాలా ఉద్యోగులు ఎదుర్కొంటున్న న్యాయమైన డిమాండ్లు, సమస్యలను వెంటనే కేంద్రం పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామీణ తపాలా ఉద్యోగుల సంఘం నాయకులు, వివిధ రాష్ట్రాల ప్రతినిధులు పాల్గొన్నారు.